# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం.12/2022 — తేది.03-08-2022

హైదరాబాద్.

**75 వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలతో...**

**డియర్ కామ్రేడ్స్,**

గత వారంలో కేంద్ర ప్రభుత్వము రాబోయే 4 సం॥లలో బి.ఎస్.ఎన్.ఎల్.ను బాగుపర్చడానికి గాను చర్యలు తీసుకుంటామని చెబుతూ 1.64 లక్షల కోట్ల ప్యాకేజిని వివరాలతో సహా ప్రకటించినది. ఇంతకు పూర్వము 2019 సం॥లో ఒక ప్యాకేజిని ప్రకటించింది. దాని ప్రకారము బి.ఎస్.ఎన్.ఎల్. బాగుపర్చుటకు 70 వేల కోట్లు ఇస్తున్నామని చెప్పి 78,659 మంది ఉద్యోగులను వి.ఆర్.ఎస్.కు నెట్టింది. బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి ని సమకూర్చి ప్రైవేట్‌కు దీటుగా పనిచేయిస్తామని చెప్పినది కాగితాలకే పరిమితమైన విషయం మీకందరికి తెలుసు. 15 అగస్టు 2022 న 4జిని ప్రారంభించగలమని చెప్పినది కలగానే మిగిలింది. 2, 3 నెలలల్లో 5జి మార్కెట్‌లోకి రానున్నది. కానీ మనము ఇంకా 2జి / 3జి లలోనే ఉన్నాము.

కావున 2022లో ఇచ్చిన పాకేజీలోని ముఖ్య విషయాలను మన సి.ఎం.డి. గారు తేది. 29-07-2022న అన్ని యూనియన్లను పిలిచి సుమారు గంటన్నరకు పైగా వివరాలు ఇచ్చినారు. దానిలో ముఖ్యమైనవి. (1) బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి స్పెక్ట్రమ్ గురించి 44,993 కోట్లు ఇవ్వగలరని చెప్పారు. (2) క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు గాను 22,471 కోట్లు కేటాయించారు. (3) 7,500 కోట్ల పబ్లిక్ బాండ్లను మార్కెట్‌లో విడుదల చేస్తారు. (4) బి.బి.ఎన్.ఎల్.ను బి.ఎస్.ఎన్.ఎల్.లో విలీనం చేసి ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. (5) 2014 నుండి 2020 వరకు మనం రూరల్‌లో నెట్‌వర్క్‌ను ప్రొవైడ్ చేసినందుకు గాను యు.ఎస్.ఓ. ఫండ్ నుండి 13,789 కోట్లు బి.ఎస్.ఎన్.ఎల్.కు ఇస్తారు. ఇది ఒక్కటి మాత్రం మనకు కనబడేది. మిగితావన్నీ పెద్దవాళ్ళు చూసుకుంటారు. ఇవన్నీ చెబుతూ రెండు ముఖ్య విషయాలు కూడా చెప్పారు. (1) 2021లో ఉన్న 64,536 ఉద్యోగులకు జీతాల నిమిత్తము 6,679 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ప్రస్తుం బి.ఎస్.ఎన్.ఎల్. 7,453 కోట్ల నష్టాలలో వున్నదని చెప్పారు. ముఖ్యంగా వారు చెప్పిన దానిలో ఉద్యోగులు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వుంటుందని చెప్పకనే చెప్పారు. అన్నిటికంటే ముఖ్యంగా గౌరవ ప్రధాన మంత్రి గారు వారిని ఈ విధంగా అడిగారని చెప్పారు. **"రూల్ 56 (జె) క్రింద అంటే 55 సం॥లు వయస్సు దాటిన వారిలో ఎంత మందిపై యాక్షన్ తీసుకున్నారా"** అని అడిగినట్టు చెప్పారు. అంటే రెండవ వి.ఆర్.ఎస్. రాదు. కానీ, కొందరిని సి.ఆర్.ఎస్. క్రింద ఇంటికి పంపించవచ్చనే అంచనా అర్థమైంది.

మరియు సెకండ్ ప్యాకేజ్ (2022) లో 26,316 కోట్లు ఖర్చు చేసి, 24,680 గ్రామాలకు 4జి సేవలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అదే విధంవ 6,279 గ్రామాలు 2జి / 3జి లో ఉన్నవాటిని కూడా 4జి పరిధిలోనికి తేగలమని చెప్పారు.

ప్యాకేజీలు ప్రకటించి ప్రజలలో బి.ఎస్.ఎన్.ఎల్.ను కాపాడుతున్నామనే సంకేతాన్ని పంపుతున్నారు. దాని పరమార్థం మీ కందరికి అర్థమై వుంటుంది. స్టాఫ్‌ను తగ్గించి, ఔట్ సోర్సింగ్ విధానముతో ఎంత ఖర్చు చేస్తున్నామనేదాన్ని చెప్పరు.

క్లష్టర్ విధానము మరియు బి.ఎ. కాన్సెప్ట్ విధానంతో సాధించిన ప్రగతిని చెప్పరు. ఈ సమావేశాలకు మన జి.ఎస్. గారు హాజరైనారు. వారు సి.ఎం.డి. గారితో ఇలా చెప్పారు. **" మీరు చెప్పిన ప్యాకీజీతో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉన్న స్టాగినేషన్ పోయిందా? 2007 నుండి రావాల్సిన వేజ్ రివిజన్ వచ్చినదా? కారుణ్య నియామకాలపై బ్యాన్ ఎత్తివేశారా"? ఎన్ని ప్యాకేజీలు వచ్చినా ఉద్యోగుల కనీస కోర్కెలు తీర్చడం లేదని చెప్పారు. ఎన్.ఎఫ్.టి.ఇ. తన నిరసనను తెలియజేస్తూ, ఎక్కువ గంటలు పనిచేయాలని బెధిరించడం సరికాదని సి.ఎం.డి. గారితో కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు.**

2) మన యూనియన్ వార్షిక సమావేశాలు రాంచీ పట్టణంలో జరుగును. వాటిని కా॥ అమర్‌జిత్ కౌర్ జి.ఎస్. ఎ.ఐ.టి.యు.సి. గారు ప్రారంభిస్తారు. ముఖ్య అతిథులుగా బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి., మరియు డైరెక్టర్ (హెచ్.ఆర్.) గారు వచ్చి సందేశాలు ఇవ్వగలరు.

3) తేది. 12-10-2022న 9వ మెంబర్ షిప్ వెరిఫికేషన్ జరుగనున్నది. మీరందరికీ ఒక విజ్ఞప్తి. మొన్న అంటే జులైలో ఎన్.ఎఫ్.టి.లోనికి 88 మంది నూతన సభ్యులు జాయిన్ అయినారు. వారందరికీ శుభాభివందనములు. వారు రావడానికి సహకరించిన వారందరికీ నమస్కరిస్తున్నాను. ముఖ్యంగా హైదరాబాద్‌లో నున్న రాష్ట్ర అధ్యక్షులు, హెచ్.టి.డి. జిల్లా కార్యదర్శి, సర్కిల్ ఆఫీస్ జిల్లా కార్యదర్శి మరియు కా॥ జి.కె. హనుమంతరావు కా॥ కరుణాకర్ రెడ్డి, కా॥ వేణుగోపాల్, కా॥ పరంజ్యోతి, కా॥ లక్ష్మయ్య, కా॥ యాదిరెడ్డి, కా॥ నాగరాజు, కా॥ మాణిక్ ప్రభు, కా॥ అశోక్ మొదలగు వారు శక్తి వంచన లేకుండా పనిచేశారు. వారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. కావున రానున్న 9వ మెంబర్ షిప్ వెరిఫికేషన్‌లో ఎన్.ఎఫ్.టి.కి మంచి మెజార్టీ తేగలరని ఆశిస్తున్నాను. అదే విధంగా నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, కరీంనగర్, సంగారెడ్డి మరియు ఖమ్మం జిల్లా కార్యదర్శులు కూడా తమ వంతు కృషి చేశారు. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అందరు జిల్లా కార్యదర్శులు చురుకైన కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి దేశంలో మన రాష్ట్రాన్ని మంచి స్థానంలో ఉంచాలని ప్రార్థన.

4) వచ్చే ఎన్నికలలో ముఖ్యంగా సమస్యలపై ఎన్.ఎఫ్.టి.ఇ. పోరాడుతుందని తెలియజేస్తున్నాను. వీటిని రాంచీలో జరగనున్న ఎ.ఐ.సి.లో కూడా చర్చించాలని కోరుతాను. **(1) 3వ వేజ్ రివిజన్ / పి.ఆర్.సి.ని సాధించుట (2) కొత్త ప్రమోషన్ పాలసీని తెచ్చుట (3) కారుణ్య నియామకాలపై ఆంక్షలు ఎత్తి వేయించుట. (4) తేది. 01-10-2020 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారందరికీ పెన్షన్‌పై భద్రత కల్పించుట. (5) వి.ఆర్.ఎస్., సి.ఆర్.ఎస్.లను వ్యతిరేకించుట (6) మిగిలి వున్న క్యాజువల్ మజ్దూర్‌లను రెగ్యులర్ చేయించుట. (7) పరీక్షలు జరుపుటలో బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ అవలంభిస్తున్న పద్ధతిని వ్యతిరేకించి, న్యాయం చేయుట. పరీక్షలకు హాజరవుతున్న వారికి వయస్సు మరియు విద్యార్హతలలో మార్పులు చేయించుట. ఇయర్ వైజ్ వేకెన్సీల ఆధారంగా పరీక్షలు నిర్వహించుటకు చర్యలు గైకొనుట. (8) డాట్‌లో అపాయింట్ అయి బి.ఎస్.ఎన్.లో తేది. 01-10-2000న జాయిన్ అయిన వారికి న్యాయం చేయుట.**

5) 3వ వేజ్ రివిజన్ సమావేశం గురించి తదుపరి తేది ఇంకా నిర్ణయించబడలేదు. ఈ మధ్య పే-కమిటీ చైర్మన్ గారు సి.జి.ఎం. గా వెళ్ళినారు.

6) సెప్టెంబర్ 2022 మొదటి వారంలో మన సర్కిల్ యూనియన్ కార్యవర్గ సమావేశము ఖమ్మంలో జరుగును. ఎ.ఐ.సి. తర్వాత తేదీలు నిర్ణయించబడును.

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,

తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**